మీలో మానవత్వం లేదా..?

- అర్ధరాత్రి ఇండ్లు కూల్చడం సమంజసం కాదు
- మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 31: పేదల విషయంలో రాజకీయాలు పక్కన పెట్టి మానవతా దృక్పథంతో ఆలోచించాలని మున్సిపల్ మాజీ చైర్మన్ కొరమోని నర్సిహులు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన పార్టీ ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2006లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో క్రిస్టియన్‌పల్లి ఆదర్శకాలనీలో సర్వే నెంబర్ 523లో ఉన్న 70 ఇండ్లకుపైగా పట్టాలు ఇచ్చారని, ఇపుడు అదే ప్రభుత్వం ఎలాంటి సమాచారం లేకుండా ఇండ్లు కూలగొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దొంగ పట్టాలు అని మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు, వెంటనే విచారణ చేయాలని, అవి ఇచ్చిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి సోదరుడిపై కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ఇప్పటికైన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి స్పందించి కూలగొట్టిన చోటనే ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి, బాధితులకు అందించాలన్నారు. అనంతరం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజ్ మాట్లాడుతూ బీసీ నాయకులను హేళన చేసేలా న్యాయవాది వినోద్‌కుమార్ మాట్లాడటం సరైందికాదన్నారు. పేదలను ఆదుకునేందుకు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆదర్శనగర్ వెళ్లితే వినోద్‌కుమార్ ఆరోపణలు చేస్తావా.. తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కౌన్సిలర్ అనంత్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులను ఆదుకునేందుకు మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ తన శాయశక్తులా ప్రయత్నాలు చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు ఇంట్లో కూర్చుని విమర్శలు చేయడం తగదన్నారు. మున్సిపల్ చైర్మన్ నేటి వరకు నిర్వాసితులను ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించినందుకే బయటికి పంపారని అన్నారు. ఇప్పటికీ అదే పద్ధతిన వ్యవహిస్తున్నాడని, అధికారం తెలియని వ్యక్తి శ్రీనివాస్‌గౌడ్‌ను విమర్శించడం తగదని అన్నారు. మరో బీఆర్ఎస్ నేత జంబులయ్య మాట్లాడుతూ అబద్ధపు ప్రచారం చేస్తున్న వినోద్‌కుమార్‌కు సిగ్గు, శరం ఉంటే నిరూపించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేశ్, బీఆర్ఎస్ నాయకులు నవకాంత్, సుధాకర్, గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పోలీసులకు సన్మానం

- ఎస్పీ డి.జానకి

పోలీసు అధికారులను సన్మానిస్తున్న జిల్లా ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, ఆగస్టు 31: పోలీసు శాఖ విధులు నిర్వరిస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులను మహబూబ్‌నగర్ ఎస్పీ డి.జానకి ఘనంగా పూలమాల, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. శనివారం భూత్పూర్ ఏఎస్సై రంగయ్య, లక్ష్మీనారాయణ జూనియర్ అసిస్టెంట్‌లను ఎస్పీ కార్యాలయంలో సన్మానించా రు. అనంతరం జిల్లా రిజర్వ్ పోలీసులో గతఏడాది నుంచి విధులు నిర్వహిస్తున్న ఆర్ఐ శ్రీను జిల్లా నుంచి నల్లగొండ జిల్లాకు బదిలీపైవెళ్తున్న ఆయనకు వీడ్కోలు, సన్మాన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏఎస్పీ సురేశ్‌కుమార్, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారె డ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఏవో రుక్మిణీబాయి పాల్గొన్నారు.

సర్వేనంబర్ 523లో ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఆగస్టు 31: మహబూబ్‌నగర్‌లో క్రిస్టియన్‌పల్లి సర్వే నంబర్ 523 బాధితులకు మానవతా దృక్పథంతో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షుడు మల్లెపోగు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం అర్బన్ తాసీల్దారు కార్యాలయంలో ఆర్డీవో నవీన్, తాసీల్దారు ఘన్సీరాంకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రామాంజనేయులు పాల్గొన్నారు.

రైతులు వాగులు దాటొద్దు

మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మక్తల్, ఆగస్టు 31: భారీగా కురుస్తున్న వర్షాలు అనే పద్యంలో మక్తల్ నియోజకవర్గంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుంచి బయటకు రావద్దని చెప్పారు. నదీతీర ప్రాంతంలోని గ్రామాల్లో ఎవరూ ఇండ్ల నుంచి బయటికి రావద్దన్నారు.

పేట ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, ఆగస్టు 31: రానున్న 24గంటల్లో జిల్లాలో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించిన నేపథ్యంలో జిల్లా ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి కోరారు. చిన్నపిల్లలు, వృద్ధులు బయటికి వెళ్లారాదని, రైతులు పొలాల్లో విద్యుత్ స్తంభాల వద్ద, తెగిన వైర్లతో అప్రమత్తంగా ఉండాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్, భగీరథ కాలనీ, E/F, 200 చ.గ.ల ప్లాటు అమ్మబడును, కంపౌండ్ వాల్, గేటు కలదు, క్లియర్ టైటిల్ సంప్రదించండి సెల్: 6301465612
NT-MBNR

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

ADMISSIONS
★Seats available in Engineering, Medical & other Courses in Colleges of Hyderabad. Contact: 7799111873, 7799111874.
NT-333107-All

CHANGE OF NAME
I, NOORA ALI D/o ALI ABDUL KHADEER, R/o H.No. 1-10-12/8/5/B, Shah Sahab Gutta, Mahabubnagar Town & Dist., T.G., hereby state that my name was recorded in my passport bearing No. E9208161 is NOORAH D/o ALI ABDUL KHADER. My actual and correct name as per Aadhar card is NOORA ALI D/o ALI ABDUL KHADEER.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఏకధాటిగా

అత్యధికంగా మరికల్, కౌకుంట్లలో నమోదు

- పొంగిన చెరువులు, పారిన వాగులు
- ఇండ్లలోకి చేరిన వర్షం నీరు
- మునిగిన పంట పొలాలు.. పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల్లో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదు

మద్వార్‌రోడ్డు వద్ద నీట మునిగిన ఇల్లు, గుడిసెలు

మరికల్, ఆగస్టు 31: మండలంలో శనివారం వర్షం దంచికొట్టింది. నారాయణపేట జిల్లాలోనే అత్యధిక వర్షపాతం మరికల్ మండలంలో 139మి.మీ. నమోదైంది. చెరువులు, కుంటలు అలుగు పారాయి. మండలం కేంద్రంలోని పెద్దచెరువు, ధర్మన్నకుంట, కన్‌కన్‌చెరువులు అలుగు పారడంతో మహబూబ్‌నగర్–రాయచూర్ అంతర్రాష్ట్ర రహదారులు జలమయమయ్యాయి. పెట్రోల్ బంక్‌లు, ఇండ్లు, పంటలు, గుడిసెలు నీట మునిగాయి. అంతరాష్ట్ర రహదారిపైనే వాన నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో తాసీల్దార్ జమీల్ ప్రవాహాన్ని పరిశీలించారు. విషయం తెలియడంతో ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అధికారులతో మాట్లాడారు. కన్మనూర్, మరికల్, జిన్నా రం, ఎలిగండ్ల గ్రామాల్లో పంటలు నీటమునిగాయి. పేట ఆర్డీవో మధుమోహన్ రహదారిని పరిశీలించారు.

దేవరకద్రలో 73 మి.మీ. వర్షపాతం

దేవరకద్ర, ఆగస్టు 31 : మండలంలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారుజామున వర్షం కురువడంతో చెరువులు నిండిపోయాయి. మండలంలో దేవరకద్రలో 73 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కోయిల్‌కొండ పెద్దవాగుతో పాటు జూరాల నుంచి కృష్ణ జలాలు వస్తుండటంతో కోయిల్‌సాగర్ ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చి చేరడంతో శనివారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులో 25.5 అ డుగుల నీటి వచ్చిచేరింది. ఇంకా 7 ఫీట్ల మేరకు ప్రాజెక్టులో వరద నీరు వస్తే ప్రాజెక్టు షెట్టర్లను తె రుస్తారు. అదేవిధంగా బండర్‌పల్లి వా గు వద్ద ఉన్న చెక్‌డ్యాంలో నీరు ఉధృతం గా ప్రవహిస్తున్నది. దేవరకద్ర పట్టణంలో భారీ వర్షం కురుస్తుండటంతో ఇండ్లమధ్య వర్షం నీరు వచ్చి చేరడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నా రు.

వాగులు, కుంటలకు భారీగా నీరు

హన్వాడ, ఆగస్టు 31: మండలంలో రాత్రినుంచి కురుస్తున్న వర్షానికి వాగులు, కుంటలు పొంగి పారుతున్నాయి.

సౌలార్‌నగర్ భారీ వరద

గండీడ్, ఆగస్టు 31: భారీ వర్షాలతో వాగులు, చెరువులు పారుతున్నాయి. అతిపెద్ద సాగునీటి వనరు సౌలార్‌నగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుతోంది. చిన్న వార్వల్ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మరో మూడు రోజులు ఇలాగే ఉంటే ప్రాజెక్టు నిండుతుందని ప్రజలు పేర్కొంటున్నారు.

ఉధృతంగా నేరడుగం వాగు

దంచి కొట్టిన వాన

దేవరకద్ర రూరల్ (కౌకుంట్ల), ఆగస్టు 31 : కౌకుంట్ల, చిన్న చింతకుంట మండలాల్లో చెరువులు కుంటలు నిండి అలుగులు పారుతున్నాయి. కౌకుంట్లలో 88.3 మిల్లీమీటర్లు కురిసింది. ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. చింతకుంటలో 57 మి.మీ. వర్షం కురిసింది.

వర్నె-మత్యాలంపల్లి రాకపోకలు బంద్

మూసాపేట, ఆగస్టు 31 : అడ్డాకుల మండలంలోని వార్నె–ముత్యాలంపల్లి గ్రామాలకు రాకపోకలు పూర్తిగా బందయ్యాయి. వర్షాలకు నీళ్లు ఒక్కసారిగా వాగులోకి రావడంతో వర్నె, ముత్యాలంపల్లి, పేరూర్ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

గోపన్నపల్లికి రాకపోకలు బంద్

భూత్పూర్, ఆగస్టు 31 : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని పోతులమడుగు–గోపన్నపల్లి మధ్య గ్రామాలకు రాకపోకలు బందయ్యాయి. కురిసిన వర్షానికి పోతులమడుగు శివారులో ఉన్న వాగు వంతెనపై నుంచి నీళ్లు రావడంతో వాగు దాటడం ఇబ్బందికరంగా మారాయి. విషయం తెలుసుకున్న ఎస్సై చంద్రశేఖర్ వాగు వద్ద ఇద్దరు కానిస్టేబుళ్లను ఏర్పాటు చేశారు.

రాకపోకలు నిలిపివేత

జడ్చర్ల, ఆగస్టు 31: గత రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి జడ్చర్ల మండలం నసరుల్లాబాద్ చెరువు నిండి అలుగు పారుతుంది. తంగెళ్లపల్లి గ్రామానికి వెళ్లే రోడ్లపై నుంచి నడుము ఎత్తున నీళ్లు ప్రమాదకరంగా పారుతుండడంతో జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి ఆ రోడ్డుపై రాకపోకలను నిలిపివేయించారు.

చెరువులకు జలకళ

నవాబ్‌పేట, ఆగస్టు31: మండలంలో శుక్రవారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి చెరువులకు జలకళ సంతరించుకున్నాయి. మూడేండ్ల తర్వాత మండలంలోని నోటిఫైడ్ చెరువుల్లోకి నీరు చేరుతుండటంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే

నారాయణపేట టౌన్, ఆగస్టు 31: ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి సూచించారు. శనివారం వర్షాల కారణంగా మండల పరిధిలో నీట మునిగిన పొలాలను, కోటకొండ, నెమ్మళ్లపల్లి గ్రామాల చెరువులను పరిశీలించారు.

నిలిచిన రాకపోకలు

నారాయణపేటరూరల్, ఆగస్టు 31: మండల పరిధిలోని కోటకొండ, జాజాపూర్, అభంగాపూర్, శాసన్‌పల్లి, బండగొండ, సింగారంతో పాటు తదితర గ్రామాల్లో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు చెరువులు, అలుగులు పారాయి. అలాగే వాగులన్నీ పొంగాయి. అభంగాపూర్–భూనేడ్ రహదారిలో వాగు పొంగి చాలాసేపు రాకపోకలు నిలిచాయి. బండగొండ చెరువు అలుగు నీరు ఉధృతంగా పారి భూనేడ్‌కు వెళ్లే రహదారిలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అలాగే జాజాపూర్ చెరువు అలుగు పారడంతో శేర్నపల్లి వెళ్లే దారిని పోలీసులు మూసివేశారు.

కుండ పోత

మద్దూర్ (కొత్తపల్లి), ఆగస్టు 31: మద్దూర్,కొత్తపల్లి మండల పరిధిలోని కిషన్ నగర్, భూనీడ్, దుప్పటిగట్టు, చెన్వార్ మద్దూర్, తిమ్మారెడ్డిపల్లి తదితర గ్రామాల్లో శనివారం తెల్లవారుజాము నుంచి కురిసిన భారీ వర్షానికి భూనీడ్–మద్దూర్ రహదారిపై వాగు ఉధృతంగా పారుతోంది.

ధన్వాడ మండలంలో..

ధన్వాడ, ఆగస్టు 31: మండలంలోని మంత్రోనిపల్లి నుంచి ఎంనోనిపల్లి గ్రామాలకు మన్నెవాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచాయి. పాతపల్లి–ధన్వాడ మధ్య వంతెన లేక వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో విద్యార్థులు ప్రమాదరంగా వాగు దాటి ధన్వాడకు చేరుకున్నారు.

కొట్టుకుపోయిన వరి పొలాలు

ఊట్కూర్, ఆగస్టు 31: మండలంలోని మల్లేపల్లి ముక్కన్న చెరువు, మొగ్దుంపూర్, బిజ్వారం, పులిమామిడి, పగిడిమర్రి, అమీన్‌పూర్, లక్ష్మీపల్లి చెరువులు నిండి అలుగు పారుతున్నాయి. పగిడిమర్రి, బిజ్వారం, ఇడ్లూర్ శంకరలింగేశ్వర స్వామి ఆలయం వద్ద వాగులు వంతెనపై నుంచి ప్రవహిస్తున్నాయి. మల్లేపల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో సోమేశ్వరబండ నుంచి మక్తల్ వైపు వెళ్తున్న కారు వరద నీటిలో చిక్కుకుంది. బిజ్వారంలో గుయ్యలి గోపాల్‌రెడ్డి మట్టిఇల్లు కూలిపోయింది.

వాగు వద్ద పోలీసుల పహారా

మక్తల్, ఆగస్టు 31: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మక్తల్ మండల పరిధిలోని వాగు పరివాహక ప్రాంతాల్లో సీఐ చంద్రశేఖర్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాగుల వద్ద పహారా చేపట్టారు. నేరడుగం వెళ్లే రోడ్డులో వాగు బ్రిడ్జి వద్ద వాగు ఉధృతంగా పారుతుండడంతో సిబ్బందిని ఏర్పాటు చేశారు.

దేవరకద్ర : గోపన్‌పల్లిలో పారుతున్న అలుగు

పోతులమడుగు వాగు వద్ద పిల్లలను దాటిస్తున్న పోలీసులు

కౌకుంట్లలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు

ఉధృతంగా ప్రవహిస్తున్న చిన్న వార్వల్ వాగు

ఊట్కూర్ పెద్ద వాగువద్ద ఆగిఉన్న ప్రజలు

జడ్చర్ల జలమయం

- వాగులను తలపించిన రోడ్లు
- దవాఖానలో ఆవరణలోకి వర్షం నీరు

జడ్చర్లలో వందపడకల దవాఖానలో ఆవరణలో చేరిన నీళ్లు

జడ్చర్ల, ఆగస్టు 31: భారీ వర్షాలకు జడ్చర్ల జలమయమైంది. దాదాపు 86మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. మండల వ్యాప్తంగా విస్తారంగా వర్షం కురిసింది. జడ్చర్లలోని వందపడకల ఆసుపత్రిను వర్షం నీ రు చుట్టేసింది. అడుగులోతున నిలిచిపోవడంతో రోగులు, వా రి బంధువులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న తాసీల్దార్ సత్యనారాయణ రెడ్డి, కమిషనర్ రాజయ్య అక్కడికి చేరుకుని పరిశీలించారు. ఆసుపత్రిలోకి వర్షంనీరు రాకుండా వెనుక భాగాన నాలాలో జేసీబీతో చెత్తను తొలగింపజేశారు. జడ్చర్ల–నాగర్‌కర్నూల్ రోడ్డులో వర్షపునీరు చేరడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బూరెడ్డిపల్లి వద్ద జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న కల్వర్టు ఇసుకతో మూసుకుపోయి, వాన నీరు రోడ్డుపై మోకాలి ఎత్తున ప్రవహించడంతో వాహనాలు వెళ్లలేక ఇబ్బందులు పడ్డారు. ఆలూరు రోడ్డులోని రైల్వే అండర్‌బ్రిడ్జి కింద నీళ్లు చేరడంతో అటుగా వచ్చే గ్రామాల ప్రజలు ఇబ్బందిపడ్డారు.

పారుతున్న దుందుభీ వాగు..

జడ్చర్ల, బాలానగర్, రాజాపూర్ మండలాల్లో భారీ వర్షం కురవడంతో దుందుభీ వాగులోకి నీళ్లు చేరాయి. కోడ్గల్ గ్రామం వద్ద నిండుగా పారుతున్నది. వాగుపై ఉన్న చెక్‌డ్యాంలు అలుగు పారుతున్నాయి.



మహ్మదాబాద్‌లో అలుగు పారుతున్న బ్రహ్మణ చెరువు

వాగు దాటుతున్న విద్యార్థినులు

కన్మనూర్ వాగు వద్ద పోలీసుల పహారా

కన్మనూర్–మరికల్ మన్నెవాగు పారుతున్న నీరు

ప్రమాదాలు జరుగకుండా ముందుజాగ్రత్తలు పాటించాలి

బాలానగర్, ఆగస్టు 31: 44వ జాతీయ రహదారిపై ప్రమాదాలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు ఎస్పీ రాములు అన్నారు. శనివారం బాలానగర్, రాజాపూర్ పోలీస్‌స్టేషన్‌లను ఆయన సందర్శించారు. ఎస్సైలు తిరుపాజీ, కె.రవితో కలిసి జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించారు. మండల కేంద్రాల్లో, జాతీయ రహదారిపై గ్రామాలున్న ప్రాంతాల్లో ఆటోలు, జీపులు, ట్రాక్టర్లు, లారీలు వంటి వాహనాలు నిలుపకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మితిమీరిన వేగంతో వెళ్లే వాహనాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని చెప్పారు.

బొటానికల్ గార్డెన్‌ను సందర్శించిన బీట్ ఆఫీసర్లు

జడ్చర్ల, ఆగస్టు 31: జడ్చర్లలోని బీఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలోని బొటానికల్ గార్డెన్‌ను తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ అకాడమీలో శిక్షణ పొందుతున్న 35వ బ్యాచ్ బీట్ ఆఫీసర్లు శనివారం సందర్శించారు. వివిధ రకాల మొక్కలను, జీవవైవిధ్య పరిశోధన, విద్యాకేంద్రాన్ని పరిశీలించారు. మొక్కల గురించి, పాముల గురించి గార్డెన్ సమన్వయకర్త సదాశివయ్య తెలిపారు.

పేట డిపోలో ప్రగతిచక్రం అవార్డుల ప్రదానం

నారాయణపేటరూరల్, ఆగస్టు 31: పేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో శనివారం జూలై నెలకు సంబంధించి కండక్టర్లకు, డ్రైవర్లకు ప్రగతిచక్రం అవార్డులను ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ ఆర్ఎం లక్ష్మీధర్మ హాజరై అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డీఎం లావణ్య పాల్గొన్నారు.

వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ విజయేందిర బోయి

వర్నె వంతెన వద్ద పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మూసాపేట, ఆగస్టు 31 : వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శనివారం అడ్డాకుల మండలంలోని వర్నె బ్రిడ్జి వద్ద ఎక్కువగా వరద రావడం తెలుసుకొని ఆమె బ్రిడ్జి వద్దకు వచ్చి పరిశీలించారు. అదేవిధంగా పంచాయతీరాజ్, ఆర్ అండ్‌బీ బ్రిడ్జిలను పరిశీలించారు. వర్షాలు తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు ఎ ప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో తాసీల్దార్ మదన్‌మోహన్‌గౌడ్, అధికారులు, పాల్గొన్నారు.

జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఆగస్టు 31: రానున్న రెండ్రోజులు భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. శనివారం జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ (ఫోన్ నం.08542-241165) ఏర్పాటు చేశామన్నారు. ఇది 24గంటలు పనిచేసేలా సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. ఈవీఎం గోదాం తనిఖీ: సాధారణ తనిఖీల్లో భాగంగా పాత కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) గోదామును కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

మత్తు పదార్థాలపై అవగాహన కల్పించాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, ఆగస్టు 31: మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. శనివారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో నషాముక్త్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో కన్వర్జేషన్ మీటింగ్ విత్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్, ఎస్పీ యోగేశ్ గౌతమ్‌తో కలిసి సమావేశమయ్యారు. కోళ్లి, మద్దూర్‌లో గంజాయి నిషేధంపై పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్ట పరిహారం త్వరగా చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్, రెవెన్యూ, ఆర్టీవో, ఆర్ అండ్ బీ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీతో కలిసి రోడ్ సేఫ్టీ సమావేశం నిర్వహించి మాట్లాడారు. భూ సేకరణ కార్యాలయ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి భూ సేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి

నారాయణపేట ఎస్పీ యోగేశ్ గౌతమ్

నారాయణపేట, ఆగస్టు 31: గణేశ్ వేడుకల్లో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ పోలీసు అధికారులను ఆదేశించారు. రానున్న వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో శనివారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా పరిధిలోని బ్లూకోట్స్ పోలీసులకు హెల్మెట్‌లు అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, ఆర్ఐ నర్సింహా, సీఐలు శివశంకర్, రాంలాల్, దస్రునాయక్‌పాల్గొన్నారు.

మన్యంకొండలో భక్తుల రద్దీ

పాలమూరు, ఆగస్టు 31: మహబూబ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దర్శనానికి చివరి శ్రావణ శనివారం సందర్భంగా స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యంలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో స్వామివారికి దాసంగాలు సమర్పించారు. భక్తులు శ్రీలక్ష్మీవెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో సేవాభారతి ద్వారా భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.

స్వామివారి దర్శనానికి క్యూలో భక్తుల బారులు